రామాంజనేయ దస్తావేజు లేఖరి
కె.నరసింహా చారి, 9866471343
రామగుండం సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగ
డాక్యుమెంట్ రైటర్
రిజిస్ట్రేషన్లు, E.C లు, దస్తావేజుల నకల్,మార్కెట్ వ్యాల్యు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు చేయబడును.

T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు డైలీ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
Web Site : akankshanews.com
: akankshanewsdaily@gmail.com
ఆకాంక్ష దైలీ దినపత్రిక
స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను
ఎడిటర్ : పెనగొండ సతీష్, సెల్ : 8333818121
చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్సరెడ్డి సెల్ : 9059188532

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 02 ఎడిటర్ :పెనుగొండ సతీష్ గురువారం 17 ఏప్రిల్ 2025 పేజీలు 4 వెల 5.00




# ముళ్ళ కంచెల్లో మూడుముళ్ళ బంధం

- వివాహేతర సంబంధాలతో రోడ్డున పడుతున్న కుటుంబాలు
- నేర ఘటనలుగా మారుతున్న అక్రమ సంబంధాలు
- అక్రమ సంబంధాలతో చిన్నభిన్నం అవుతున్న కుటుంబాలు

ఆకాంక్ష ప్రత్యేక ప్రతినిధి :వివాహేతర సంబంధాలు కుటుంబాలను చిన్నభిన్నం చేసి నాశనం చేస్తున్నాయి. ఎక్కడ చూసినా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకర పరిస్థితులకు దారి తీస్తుంది. దీనిపై "ఆకాంక్ష న్యూస్" ప్రత్యేక కథనం...కుటుంబ వ్యవస్థకు మూలాధారం వివాహం. అందుకే పెళ్లంటే నూరేళ్ల పంట అన్నారు. భారతీయ వివాహ బంధానికి ప్రపంచమే తలవంచుతుంది. సంప్రదాయం, ఆచార వ్యవహారాలు, కుటుంబ జీవనంపై ఉన్న గౌరవం, సామాజిక అంశాలు ఇందుకు కారణం. ఒకప్పుడు పాశ్చాత్య సంస్కృతి అంటే ఈసడించుకునే పరిస్థితి పోయి ఇప్పుడు మనం కూడా అదేదారిలో నడిచేందుకు ఇష్టపడుతున్నామన్న భావన క్రమేపీ బలపడుతోంది. పెద్దలు కుదిర్చిన వివాహాలే కాదు.. ఒకరంటే ఒకరు ఇష్టపడి చేసుకున్న ప్రేమ పెళ్లిళ్లు పెటాకులవుతున్నాయి. చిన్నచిన్న విషయాలకే విడాకుల వరకు వెళ్తున్న ఈ తరం దంపతుల పోకడ పాతతరం వారి ఆందోళనకు కారణమవుతోంది. అదే సమయంలో కొందరు పొరుగింటి పుల్లకూర రుచి అన్న చందంగా ఇతరులతో వివాహేతర సంబంధాలు పెట్టుకోవడం కూడా పెళ్లి పెటాకులవడానికి ఓ కారణంగా మారుతోంది. ఈ క్రమంలో తాజాగా కొందరు భర్త ఉండగా, పరాయి వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోవడం. లేదా భార్య ఉండగా భర్త మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకోవడం గల కారణాలు రోజు రోజుకు పెరిగిపోతూ ఉండడంతో మానవ సంబంధాలు మంటగలుస్తున్నాయి. దీంతో కుటుంబాలు చిన్న భిన్నం అవుతున్నాయి. అయితే దంపతుల్లో చాలా మందికి ఇతరులతో తమ జీవిత భాగస్వామిని పోల్చి చూసుకునే బలహీనత ఉంటుంది. తాను ఆశించినట్టు భర్త లేడనో, సంసార సుఖం విషయాన్ని పట్టించుకోవడం లేదనో అసంతృప్తికి లోనవుతుంటారు. ఈ అసంతృప్తిలో వివాహేతర సంబంధాల ఉచ్చులో పడుతుంటారు. ఈ విషయం బయటపడ్డాక కాపురాలు కూలుతుండటం ఇటీవల కాలంలో ఎక్కువైంది. వివాహేతర



సంబంధాలు విభేదాలకు కారణమై కొన్ని చివరికి నేర సంఘటనలుగా మారుతుండగా మరి కొన్ని విడాకులకు దారితీస్తున్నాయి. ఈ అక్రమ సంబంధాల విషయంలో కొందరు ఎందాకైనా తెగిస్తుండటం, చివరికి కన్నపిల్లల్ని, సొంత కుటుంబీకులనూ బలి చేయడానికి పూనుకోవడం సర్వ సాధారణంగా మారింది.అయితే ఇష్టపడి పెళ్లి చేసుకున్న వారిలోనూ ఈ సమస్య ఉండటం, అదీ పెళ్లయ్యాక గోల్డెన్ పీరియడ్‌గా చెప్పుకునే సంవత్సరంలోపే ఈ సమస్యలు రావడం గమనార్హం. అందంగా సాగుతున్న జీవితం, రత్నాల్లాంటి పిల్లలు, అంతలోనే భార్యభర్తల మధ్య ఉన్నట్లుండి పెద్ద అగాధం. దీనికి కారణం అక్రమ సంబంధం. అక్రమ సంబంధం దాంపత్య సుఖాన్ని పాడు చేస్తుంది. పచ్చని సంసారంలో చిచ్చు పెడుతుంది. భాగస్వాములిద్దరిలో ఏ ఒక్కరి విషయంలో అయినా అక్రమ సంబంధం బయటపడితే, అది తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుంది. ఏ స్త్రీ తన భర్త చేసిన ద్రోహాన్ని సహించదు. అలాగే ఏ పురుషుడు తన భార్య పరాయివాడితో చనువుగా ఉండటాన్ని భరించలేడు. వారితో ఇక కొనసాగడం కష్టంగా ఉంటుంది. మూడుముళ్ల బంధం ముళ్లకంచెలా మనసును గాయపరుస్తుంది. ఇది ఇద్దరు విడిపోయేలా, మరింతగా చెడిపోయేలా, తమ చేజేతులా జీవితం నాశనం చేసుకునే వరకు వెళ్తుంది. కానీ, ఈ కారణం ఏ పాపం తెలియని పిల్లలు అన్యాయానికి గురవుతారు. ప్రస్తుతం సమాజంలో వివాహేతర సంబంధాల ఘటనలుగా చోటు చేసుకుంటున్నాయి.

2 లో

## సింగరేణి అభివృద్ధిపై ప్రభుత్వ నిబద్ధత వల్లే

# నైనీ గని ప్రారంభం

- ఒడిశాలో సింగరేణి గని ఏర్పాటు
- యావత్తు తెలంగాణకే గర్వకారణం.
- సింగరేణి విశ్వవ్యాప్త విస్తరణకు నైనీ గని తొలిమెట్టు.
- వర్చువల్‌గా ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 16 : ప్రజా ప్రభుత్వానికి సింగరేణి అభివృద్ధిపై ఉన్న నిబద్ధత వల్లే ఏడాదిలోనే నైనీ గనిని ప్రారంభించుకోవడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. బుధవారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ నుంచి ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్ ను భట్టి విక్రమార్క వర్చువల్‌గా ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒడిశాలో గని ప్రారంభించడం సింగరేణి సంస్థ కే

2 లో

# ఏపీ కృష్ణాజలాల దోపిడీ

- చేష్టలుడిగిన రాష్ట్ర ప్రభుత్వం
- మండిపడ్డ మాజీమంత్రి జగదీశ్ రెడ్డి




(ఆకాంక్ష న్యూస్)

సూర్యాపేట, ఏప్రిల్16 : తెలంగాణ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కృష్ణా నదీ జలాల వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్యం, చేతకానితనాన్ని తీవ్రంగా విమర్శించారు. గత రెండు నెలలుగా తమ పార్టీ చెబుతోన్న వాదనల్ని ఇప్పుడు కృష్ణా బోర్డు కూడా సమర్థించిందని తెలిపారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటి వరకు అక్రమంగా 65 టీఎంసీల నీటిని తీసుకెళ్లిందని ఆరోపించారు. ఏపీ ప్రభుత్వం నీళ్లను అక్రమంగా తరలిస్తుందన్న విషయం మేము ఎప్పటి నుంచో చెబుతున్నాం. కానీ, ఇప్పుడే కృష్ణా బోర్డు చెప్పడంతో మా మాటకు న్యాయం జరిగినట్లయ్యిందని అన్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ఏదో చంద్రబాబుతో లోపాయికీ ఒప్పందం చేసుకున్నట్లుగా అనుమానం వ్యక్తం చేశారు.

2 లో




## సోనియా, రాహుల్‌లపై ఈడీ కేసు నిరసనగా

# నేడు ఈడీ కార్యాలయం ముందు ధర్నా

- టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్16 : సోనియా, రాహుల్‌లపై ఇడి కేసులకు నిరసనగా టీపీసీసీ ఆధ్వర్యంలో గురువారం ఈడీ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్లు చీఫ్

2 లో

# సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

- కాంగ్రెస్ పర్యావరణ విధ్వంసాన్ని గుర్తించిన ధర్మాసనం
- మాజీమంత్రి హరీష్ రావు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 16 : కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బాధ్యత గల ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్‌డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు

2 లో

# సుప్రీం తీర్పును స్వాగతించిన బిఆర్ఎస్

## ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలన్న కెటిఆర్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్16 : కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలను భారత రాష్ట్ర సమితి స్వాగతం తెలిపింది. ఇది ప్రభుత్వా నికి గుణపాఠం కావాలని అన్నారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయమని పేర్కొన్నారు.. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి

2 లో



# ఎటిఎంలాగా నేషనల్ హెరాల్డ్ ఆస్తుల వినియోగం

- కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ బిజెపి నేత రవిశంకర్

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : నేషనల్ హెరాల్డ్ ఆస్తులను కాంగ్రెస్ అగ్ర నేతలు ఎటిఎంలాగా వినియోగించుకున్నారని బీజేపినేత రవిశంకర్ మండి పడ్డారు. నేషనల్

2 లో

# 15మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ

- ఛైర్‌పర్సన్‌గా జయసుధ నియామకం



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్16 : తెలుగు సినిమా రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నిర్ణయం కూడా

2 లో

# సుప్రీం తీర్పును స్వాగతించిన బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

దక్కిన విజయం అంటూ పేర్కొన్నారు. గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నదని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహారంలో ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ– మా పార్టీ వాదనను బలపరుస్తున్నదని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు– విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను పునరుద్ఘాటించారు. అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్‌గా మారాడని విమర్శించారు. పర్యావరణ విద్వంసానికి... పర్యావరణ హత్యకు పాల్పడి తప్పించుకోలేరనే కనీస సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇకనైనా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు సీఎం రేవంత్ రెడ్డి తనను తాను మోసం చేసుకున్న విషయాన్ని అర్థం చేసుకుని పర్యావరణ విధ్వంసం ఆపాలని కోరారు

# సోనియా, రాహుల్‌లపై ఈడీ కేసు నిరసనగా నేడు ఈడీ కార్యాలయం ముందు ధర్నా

మొదటిపేజీ తరువాయి

మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ వైఖరిని నిరసిస్తూ.. రేపు ఉదయం 10 గంటలకు ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ధర్నాకు దిగనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..ఈడీ ఛార్జిషీట్లలో సోనియా, రాహుల్ పేర్లను కక్ష పూరితంగా చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్ష సాధింపులను నిరసిస్తూ ధర్నా ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు.

కాగా, నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన మనిలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మంగళవారం చార్జీషీటు– దాఖలు చేసింది. కాంగ్రెస్ ఓవర్ సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా, సుమన్ దూబేతో సహా మరికొందరు ముఖ్యనేతల పేర్లను కూడా చార్జిషీటు–లో పేర్కొంది. సోనియా, రాహుల్, ఇతర నాయకులు, యంగ్ ఇండియన్ అనే ప్రైవేటు– కంపెనీతో సహా పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు మనీలాండరింగ్ కు పాల్పడ్డారని, నేరపూరిత కుట్ర పన్నారని ఫిర్యాదులో ఈడీ ఆరోపించింది. ఏప్రిల్ 25న ఈ కేసు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు– ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు తెలిపింది.

# సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ తన రిపోర్టుతో కళ్లు తెరిపించింది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైంది. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన.. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్‌డోజర్లతో పర్యావరణ హననం. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది. అందుకే బాధ్యతగా బిఆర్ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ–కి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించాం. వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లు–గా తయారైన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# ఏపీ కృష్ణాజలాల దోపిడీ

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి పైరవీలు నమోదు చేయకుండా మౌనంగా ఉండటం వెనుక కారణం ఇదే కావచ్చని మండిపడ్డారు. ఈ పరిస్థితుల వల్ల రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో తీవ్ర నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదముందని హెచ్చరించారు. తాగునీటికి కూడా ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఈ అంశంపై ఒక్క రివ్యూకూడా చేయకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజలు మళ్లీ పాత రోజులకు, దరిద్రాలకు వస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని.. ఆయన ప్రజలను ఉద్యమానికి పిలుపునిచ్చారు. ఈ అంశంపై త్వరలోనే మాజీ సీఎం కేసీఆర్ కార్యచరణ ప్రకటిస్తారని, రాష్ట్ర ప్రభుత్వం జలవనరుల పరిరక్షణలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు.

# 15మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ

మొదటిపేజీ తరువాయి

తీసుకుంది. ఈ క్రమంలో 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పాటైంది. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ఈ నెల 21 నుంచి జ్యూరీ పరిశీలించనుంది. జయసుధ, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్‌లతో సమావేశమైన ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని సూచించారు. ఎంపిక పక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డులను ఇస్తున్నట్టు గుర్తుచేసిన దిల్ రాజు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డులకు ఇంతటి స్పందన రాలేదన్నారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల కోసం అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లురాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్టు వెల్లడించారు.

# నేటినుంచి భూభారతి అవగాహన సదస్సులు

మొదటిపేజీ తరువాయి

అలాగే.. వికారాబాద్ జిల్లా పుడూరు గ్రామంలో జరిగే భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న భూ భారతి చట్టం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, రెవెన్యూ అధికారులు పాల్గొననున్నారు. ఏప్రిల్ 17 నుంచి జూన్ 2 వరకు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించ నుంది ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఇది. దీని ప్రయోజనం రాష్ట్రంలో భూ నిర్వహణను సమర్థవంతంగానిర్వహించడం , రైతులకు, పర్యావరణానికిఅనుకూలంగా భూముల వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం, తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్, భూమి చట్టాలు, ఆస్తి హక్కుల పునరుద్ధరణ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది. భూ భారతి కార్యక్రమం ద్వారా, ప్రభుత్వమే భూముల ఖాతాలు, రికార్డు లను సరికొత్తగా సృష్టించి వాటి మాలికల హక్కులను సులభంగా ప్రజలకు అందించేందుకుసహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది రైతులకు భూములపై అనువైన పర్యవేక్షణను, కరెంట్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ అంశాలు వంటి వాటిపై అవగాహన కూడా పెంచుతుంది.

# సింగరేణి అభివృద్ధిపై ప్రభుత్వ నిబద్ధత వల్లే నైనీ గని ప్రారంభం

మొదటిపేజీ తరువాయి



కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ఆనందకరమైన సందర్భం అన్నారు. సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ బొగ్గు బ్లాకును సింగరేణికి కేటాయించి తొమ్మిది ఏళ్ళు అయినప్పటికీ వివిధ రకాల అనుమతులు అందడంలో జాప్యం వల్ల ప్రారంభానికి నోచుకోలేదని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తాను కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని పలుమార్లు కలిసి పూర్తి అనుమతులకు సానుకూలత సాధించామన్నారు. ఒడిశాలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి విస్తరణలో ఒక తొలి అడుగుగా ఆయన అభివర్ణించారు. త్వరలో ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు కూడా సింగరేణి విస్తరించి, గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోనుందనిఆయనపేర్కొన్నారు.నైనీగనిప్రారంభానికి సహకరించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డికి, ఒడిశా ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మార్ఝికి, స్థానిక ఎమ్మెల్యే అగస్థీ బెహరా, ఇతర ప్రజాప్రతినిధులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**అంగూల్ అభివృద్ధికి పూర్తి కృషి...**

గత ఏడాది జులైలో ఒడిశా పర్యటన సందర్భంగా అంగూల్ ప్రాంత అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతీ హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు జరుపుతుందని, ఆ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఉప ముఖ్య మంత్రి పేర్కొన్నారు. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అని, కేవలం వాణిజ్యం కోసం పనిచేసే కంపెనీ కాదని, సామాజిక స్పృహతో ఇక్కడ కార్యక్రమాలు చేపడతామని ఆయన భరోసా ఇచ్చారు. అంగూల్ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగుపరచడం కోసం 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా నైనీ గనికి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల సేకరణకు ఒడిశా ప్రభుత్వం సహకరించాల్సిందిగా ఆయన కోరారు. ఇతర రాష్ట్రంలో తొలిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభించిన సింగరేణి ఈ గనిని ఆదర్శప్రాయంగా నిర్వహించాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రజలందరి తరఫున, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తరఫున ఒడిశా రాష్ట్ర యావత్ ప్రజానీకానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఒడిశాలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఒక చరిత్రాత్మక సందర్భమని, ఇది సింగరేణి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. నైనీ బొగ్గు గని వద్ద జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ తమ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# ఎటిఎంలాగా నేషనల్ హెరాల్డ్ ఆస్తుల వినియోగం

మొదటిపేజీ తరువాయి

హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అభియోగపత్రం నమోదు చేసింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా ఈడీ కార్యాలయాల ఎదుట నిరసనలు చేపట్టారు. మోడీ కుట్రలతో ఇడి కేసులు నమోదు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఎఐసిసి కార్యాలయంతో పాటు, పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ శ్రేణులు నిరసనలకు దిగారు. దీనిపై భాజపా స్పందిస్తూ.. చారిత్రక నేపథ్యం గల నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను కాంగ్రెస్ అగ్రనేతలు తమ ప్రైవేటు ఏటీఎంగా వాడుకున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంది కానీ.. ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేసి నేషనల్ హెరాల్డ్‌కు ఇచ్చే హక్కు లేదని భాజపా సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ అన్నారు. దేశ రాజధానిలోని బహదూర్ షా జాఫర్ మార్గ్ నుంచి ముంబయి, లఖ్‌నవూ, భోపాల్, పట్నా వరకు దేశవ్యాప్తంగా ఉన్న విలువైన ప్రజాఆస్తులను యంగ్ ఇండియా లిమిటెడ్ ద్వారా గాంధీ కుటుంబం చేతుల్లోకి బదిలీ చేయడానికి ఈ కార్పొరేట్ కుట్ర పన్నారని ఆరోపించారు. 'అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్' కు సంబంధించిన 99శాతంషేర్లను కేవలం రూ.50 లక్షలకు బదలాయించుకొని, రూ.రెండు వేల కోట్ల విలువ చేసే ఆస్తుల్ని గాంధీ కుటుంబం తప్పుడు మార్గాన కైవసం చేసుకుందని ఆరోపించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ప్రజల గొంతును బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన ఈ వార్తా పత్రికను గాంధీ కుటుంబం తమ ప్రైవేట్ ఏటీఎంగా వాడుకున్నారని దుయ్యబట్టారు. ఈ కేసును కొట్టివేయించడానికి సోనియాగాంధీ, రాహుల్ ఎన్ని

ప్రయత్నాలు చేసినా అవన్నీ విఫలమయ్యాయని..చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. అక్రమాలకు పాల్పడినవారు తప్పించుకోవడానికి ఇది కాంగ్రెస్ పాలన కాదని..ప్రధాని నరేంద్ర మోదీ నడిపిస్తున్న దేశమని అన్నారు. ఇక్కడ రాజ్యాంగానికి ఎవరూ అతీతులు కాదని పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అభియోగపత్రం నమోదు చేసింది. సోనియాను మొదటి నిందితురాలి (ఏ–1)గా, రాహుల్‌ను ఏ–2గా దీనిలో పేర్కొంది. న్యాయరీత్యా విచారణ చేసే హక్కు కోణంలో న్యాయమూర్తి దీనిని పరిశీలించి, తదుపరి విచారణను ఈనెల 25కి వాయిదా వేశారు. కేసు డైరీలను తమ పరిశీలన కోసం సమర్పించాలని ఈడీ తరఫు న్యాయవాదిని ఆదేశించారు. కాంగ్రెస్ నేతలు శ్యాం పిట్రోడా, సుమన్ దుబె తదితరులను కూడా ఈ కేసులో నిందితులుగా ఈడీ పేర్కొంది.

# ముళ్ళ కంచెల్లో మూడుముళ్ల బంధం...

**అక్రమ సంబంధాలతో చిన్నభిన్నం అవుతున్న కుటుంబాలు....**

సమాజంలో మహిళలు ఎన్నో కట్టుబాట్ల నడుమ పెరుగుతారు. అయిన కూడా సమాజంలో పెరుగుతున్న టెక్నాలజీ, మార్పుల కారణాల వల్లనో లేక వారి సవాసాలు, వారి అలవాట్లలోనో మార్పులు రావడంతో ఇటువంటి పరిస్థితులకు దారి తీసి భార్య, భర్తల మధ్య దురాన్ని పెంచి కుటుంబ బంధం చిన్నభిన్నానికి కారణం అవుతోందనే వాదనలు వినిపిస్తున్నాయి. అయితే పెళ్లయ్యాక కూడా అక్రమ సంబంధం కలిగి ఉండటానికి కారణాలేమిటి? పలువురు చేసిన సర్వేల్లో ఎన్నో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు.

# కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదు

- మోడీకి భూములపై తప్పుడు సమాచారం
- స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకాం వెళతాం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్16 : కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదని, మోడీకి భూములపై తప్పుడు సమాచారం ఇచ్చారని, స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకాం వెళతామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. గతంలోనే తాము సుప్రీం ఆదేశాలకు కట్టుబడి ఉంటామని చెప్పామన్నారు. అయితే ఈ విషయంలో విపక్ష బిఆర్ఎస్, బిజెపిలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్ర భాజపా నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే ఈ భూములపై ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారు. కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదు మాదని శ్రీధర్‌బాబు అన్నారు.నకిలీ వీడియోస్, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయి. భూముల విషయం కోర్టుల పరిధిలో ఉన్నందున ఏమీ మాట్లాడలేం అన్నారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం ముందుకు వెళ్తామన్నారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సర్వసాధారణం.



## సహకార సంఘం కార్యాలయం గేటుకు తాళం వేసి రైతుల ఆందోళన

### - వడ్లు ఆరబోసి వారం గడుస్తున్న కాంటలు చేయడం లేదని రైతుల ఆగ్రహం

కోటగిరి మండలంలోని రైతు సహకార సంఘం సిబ్బందిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సహకార సంఘ కార్యాలయం గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే... మండలంలోని రైతులు వదలను ఆరబోసి వారం రోజులు గడుస్తున్న ఇప్పటివరకు వడ్లను కాంటా చేయకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఆరబోసిన వడ్లను కాంటా పెట్టకుండా మా తర్వాత వచ్చిన వడ్లను అధికారులు కాంట పెడుతున్నారని మండిపడ్డారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో సహకార సంఘం సిబ్బంది ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మొదట ఎండబెట్టిన రైతులకు సంబంధించిన వడ్లను కాంటా పెట్టకుండా తర్వాత వచ్చిన వడ్లను కాంటా పెట్టడంపై రైతులు మండిపడుతున్నారు. సహకార సంఘంలో కొనుగోలు కేంద్రాల్లో కేవలం రెండు కాంటాలే కొనసాగుతున్నాయని మరో ఆరు కాంటలు అదనంగా అవసరం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వెంటనే తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు సహకార సంఘం గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు.

## చిల్డ్రన్ మరియు యూత్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్



పిఠాపురం (ఆకాంక్ష న్యూస్) : కాకినాడ జిల్లా పిఠాపురం బర్నింగ్ టూల్స్ మినిస్ట్రీస్ చర్చ్ లో షాలేమ్ గాస్పల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సండేస్కూల్ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈసందర్భంగా పాస్టర్ టి.కరుణ్ రాజు మాట్లాడుతూ చాలా మంది చిన్నపిల్లలు మరియు యవ్వనస్థులు సెల్ ఫోన్ కి, వీడియో గేమ్స్,ఫేస్బుక్ వాటికి అలవాట్లకు బానిసై తల్లిదండ్రులు మీద తిరుగుబాటు అవ్వుతూ, చదువు మీద ఏకగ్రత లేక పోవడం, వారు మానసికంగా ఎవరితో కలవకుండా ఒంటరిగా జీవించడం జరుగుతుందని, ఈ వేసవి సెలవుల్లో కూడా చిన్ని పిల్లలు సెల్ ఫోన్ కి ఎక్కువ సమయం గడుపుతు వుంటారన్నారు. అందుకే చిన్న పిల్లలుకు మరియు యవ్వనస్థులకు డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిని మంచి మార్గంలో నడిపించే విధంగా టీచర్స్ కి చైల్డ్ సైకాలజీ, మోటివేషన్ సాంగ్స్, టీచింగ్ మెథేడ్స్ మొదలగు వాటిపై సేవాభారత్ టీమ్ నానాజీ, బి.నానిబాబు మరియు కె.ఎలీషా నేర్పించడం జరిగింద న్నారు., ఈకార్యక్రమానికి బర్నింగ్ టూల్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ కె.ఎలీషా స్పాన్సర్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం కె.రాణి ఓఫీర్ చేతులు మీదుగా టీచర్స్ కి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.సి.పి.డబ్ల్యూ.ఎ.సెక్రటరీ. పి.సోంబాబు, యల్ల అనిల్ కుమార్, వి. స్టాలిన్, టి.బ్యూలాగ్రేస్, కె.నిస్సీ, శంఖవరం, చేబ్రోలు, నాగులపల్లి, కుమారపురం, పిఠాపురం తదితర ప్రాంతాల నుండి టీచర్స్ పాల్గొన్నారు.


## బయోమెడికల్ రీసర్చ్ అంశంలో పెద్దపల్లివాసికి డాక్టరేటు



పెద్దపల్లి ప్రతినిధి (ఆకాంక్ష న్యూస్) : ఇన్వెస్టిగెటింగ్ ది ఇంపాక్ట్ అఫ్ మెషన్ లర్నింగ్ ఇన్ ఆక్సిలిరేటింగ్ డ్రగ్ డిస్కవరీ అండ్ బయోమెడికల్ రీసర్చ్ అంశంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పెద్దపల్లివాసికి డాక్టరేటు లభించింది. వివరాల్లోకి వెళ్తే... పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫేసరుగా పనిచేస్తున్న అడిచర్ల రమేష్ పై అంశంపై గతకొంతకాలంగా ప్రయోగాలు చేస్తున్నాడు. రమేష్ ప్రయోగాలను గుర్తించిన హర్యానారాష్ట్రం కైతల్ జిల్లాలోని నీలం యూనివర్సిటి అధికారులు ఆయనకు డాక్టరేటు ప్రకటించి అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, తన ప్రయోగాలకు తగిన గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా రమేష్ డాక్టరేటు అందుకోవడం పట్ల పట్టణానికి చెందిన ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా పూజలందుకున్న గణనాథుడు

### -సంకటాలు తొలగించే సంకట హర చతుర్థి



మంథని (ఆకాంక్ష న్యూస్) : శ్రీ విశ్వావసు నామ సంవత్సరము చైత్ర మాసం కృష్ణ పక్షం బుధవారం రోజున సంకష్ట హర చతుర్థి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. దేవతలలో ప్రథమంగా పూజలందుకునే గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుంది. అలాంటి గణపతి ని సంకష్ట హర చతుర్థి రోజున దర్శించుకుంటే దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలన్నీ తొలగిపోతాయని శాస్త్రాల్లో చెప్పబడింది. జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం ఎంతో శుభదాయకం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి - బుద్ధి సమేతంగా కొలువుతీరిన మహా గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. చంద్రోదయం అనంతరం స్వామివారి పూజ చేసి భోజనం చేయడం చతుర్థి యొక్క ప్రత్యేకత. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళుగాని, ఫలములు గాని నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు. ఈ రోజున రాత్రి 9.24 నిమిషములకు చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్ష ప్రాధాన్యత.



## పోరాటల ఫలితమే వడదెబ్బ బాధితులకు 4 లక్షల పరిహారం

మంథని రూరల్ (ఆకాంక్ష న్యూస్) : వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగానే ప్రభుత్వం వడదెబ్బ బాధితులకు రూ. 4 లక్షల పరిహారం ప్రకటించిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. బుధవారం మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో ఉపాధి కూలీలల పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బతో చనిపోయిన వ్యవసాయ కార్మికులకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కొద్ది సంవత్సరాలుగా చేసిన పోరాటాల ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం వడదెబ్బతో చనిపోయిన కుటుంబాలకు 4 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి జీవో జారీ చేసిందన్నారు. ఎక్స్ గ్రేషియా రూ. 4 లక్షలు కాకుండా పది లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి హామీ ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు పెండింగ్ కూలీ డబ్బులను వెంటనే విడుదల చేసి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు...

### - కొనుగోలు అంశంలో సమస్యల పై రైతులు 08728-224045 నెంబర్ కు ఫోన్ చేయాలి..

### - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




పెద్దపల్లి, ప్రతినిధి (ఆకాంక్ష న్యూస్) : పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో షెడ్యూల్ విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని , నాణ్యమైన పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నామని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ సైతం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో ఐకెపి, ఫ్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు గోన సంచులు, లారీల ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా 7995050780 ఫోన్ నెంబర్ కు కాల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తుందని రైతులకు ధాన్యం కొనుగోలు అంశంలో ఎటువంటి ఫిర్యాదులు సమస్యలు ఉన్న వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 08728-224045 కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు రైతు విరాళం



చేర్యాల (ఆకాంక్ష న్యూస్) : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో నిర్వహించే భారీ రజతోత్సవ సభకు తెలంగాణలోని అన్ని జిల్లాలు, మండలాల నుండి పూర్తి స్థాయి మద్దతు లభిస్తుంది. అయితే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ నాగపురి గ్రామానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులకు రైతు నాగార్జున తనవంతుగా రూ.1000 విరాళంగా అందజేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో రైతుల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. రైతు బీమా, రైతు బందు తో ఎంతో మంది రైతుల కళ్ళలో ఆనందం నింపారని పేర్కొన్నారు. రైతులు బాగుండాలంటే మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా రావాలంటూ ఆకాంక్షించారు.

## యువకుడి ప్రాణం తీసిన మామిడి పండ్లు...

### -హైదరాబాద్‌లోని గుడిమల్కాపూర్‌లో విషాదం...

మామిడి పండ్లు ఓ యువకుడు ప్రాణం తీసాయి.. ఈ ఘటన హైదరాబాద్‌లోని గుడిమల్కాపూర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కిశోర్ కుమార్ మామయ్య అరుణ్ నవోదయ కాలనీలోని జలమండలి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. అయితే మామతో కలిసి కిశోర్ అప్పుడప్పుడు జలమండలి కార్యాలయానికి వస్తుంటాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం కూడా మామ అరుణ్‌తో కలిసి కిశోర్ జలమండలి కార్యాలయానికి వచ్చాడు. అరుణ్ తన పనిలో నిమగ్నమై ఉండగా.. కిశోర్ వాటర్ ట్యాంకర్ రెండో అంతస్తుకు ఎక్కాడు. అయితే ప్రమాదవశాత్తూ కిశోర్ కిందపడటంతో అతని తలకు బలంగా గాయమై.. అక్కడికక్కడే మరణించాడు.మామిడి పండ్లు తెంపే క్రమంలో కిశోర్ కాలు జారి కింద పడి ఉంటాడని అనుమానిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న గుడిమల్కాపూర్ పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలి

- సీరియల్ నెంబర్ ప్రకారం రైతుల దగ్గర నుంచి నాణ్యమైన పంట కొనుగోలు
- ధాన్యం తరలింపు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే జరగాలి
- 24 గంటల ధాన్యం తరలింపు జరిగేలా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలి
- సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి (ఆకాంక్ష న్యూస్) : కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. దానంత తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన సీరియల్ నెంబర్ ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, డిప్యూటీ తాహసిల్దార్ మహేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మంథని (ఆకాంక్ష న్యూస్) : మంథని మండలంలోని ఎగ్లాస్ పూర్ పల్లె వెలుగు గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని డిప్యూటీ తహసీల్దార్ గిరి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అంజని, ఏపిఏం పద్మ , ఏఈఓ మురళి, ఎస్సి సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మాజీ ఎంపిటిసి పెండ్లి చైతన్య ప్రభాకర్ రెడ్డి, మహిళా సంఘం వీఓ గుడిమల్ల వసంత, సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి మెయిన్ హాస్పిటల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### - ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సీఎంఓకు వినతి పత్రం




కొత్తగూడెం జిల్లా (ఆకాంక్ష న్యూస్): సింగరేణి కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన పని భారంకు అనుగునంగా రోజువారి విధులకు తీసుకునే కార్మికుల సంఖ్యను పెంచాలని,రక్షణ చర్యలు చేపట్టాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టోఫర్ లు మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న హౌస్ కీపింగ్, క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు అరకోర మస్టర్లతో, చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి నెలకు కనీసం 26 మాస్టర్లు వచ్చేటట్లుగా చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. సింగరేణి మెయిన్ హాస్పిటల్ రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు పెరుగుతున్న పని భారంను పరిగణలోకి తీసుకోవాలని,వారికి మెరుగైన వైద్యం,సరైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్,విజయ్,రమేష్, రాంబాబు, లలిత, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### ఏప్రిల్ 14 నుండి 20 వరకు

## అగ్నిమాపక వారోత్సవాలు






పిఠాపురం (ఆకాంక్ష న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ అగ్నిమాపక వారోత్సవాలు అగ్నిమాపక అధికారి డి.రామకృష్ణ రాజు ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జగయ్య చెరువులో గల రెసిడెన్షియల్ అపార్ట్మెంట్స్ నందు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వంట వండుతున్నప్పుడు గ్యాస్ వాడటంలో తీసుకోవాల్సిన చర్యలు అగ్ని ప్రమాదం జరిగితే ఎలా తప్పించుకోవాలో, వెంటనే అగ్నిమాప సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తగు జాగ్రత్తలు తీసుకోవడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి డి.రామకృష్ణరాజు అగ్నిమాపక సిబ్బంది, గృహిణిలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఐపీఎస్ అధికారికి నోటీసులు జారీ చేసిన పోలీసులు



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : తప్పుడు వీడియోలు ట్యాగ్ చేసినందుకు సీనియర్ ఐపీఎస్ అధికారికి పోలీసులు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తుంది. వివరాల్లోకి వెళ్తే.. తెలంగాణ పర్యటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ ఇంస్టాగ్రామ్ లో తప్పుడు వీడియోలను ట్యాగ్ చేశారని బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 179 కింద నోటీసులు జారీ చేసినట్లు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ మహమ్మద్ అబీబుల్లాఖాన్ తెలిపారు. ప్రస్తుతం పోలీసులు సునీత సబర్వాల్ కు నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది.




### భక్తుల దాహార్తిని తీర్చేందుకు

## చలివేంద్రం ఏర్పాటు

### - ఆలయ సహాయ కమీషనర్ కాట్నం జగన్మోహన శ్రీనివాస్

పిఠాపురం (ఆకాంక్ష న్యూస్) : ఎండలు ఎక్కువుగా వుండడంతో ఆలయానికి విచ్చేసే భక్తుల కోసం వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన పాదగయా క్షేత్రం శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి మరియు సహాయ కమీషనర్ కాట్నం జగన్మోహన శ్రీనివాస్ తెలిపారు. ఈ చలివేంద్రంలో మజ్జిగ, త్రాగునీరు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వేసవి కాలంలో ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆలయ ఆవరణలో చలువపందిర్లు ఏర్పాటు చేశామన్నారు. 216 జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఆలయం కావడంతో రోడ్డుపై వెళుతున్న వాహనదారులు కూడా ఈ చలివేంద్రాన్ని వినియోగించుకోవచ్చని ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు సహాయ కమీషనర్ కాట్నం జగన్మోహన శ్రీనివాస్ తెలియజేశారు. వేసవి కాలం ముగిసేవరకు ఈ చలివేంద్రం కొనసాగిస్తామన్నారు.


## భూభారతి సదస్సును విజయవంతం చేయండి

### -అంతర్గాం ఎమ్మార్వో రవీందర్



రామగుండం (ఆకాంక్ష న్యూస్) : భూభారతి సదస్సును విజయవంతం చేయాలని అంతర్గాం ఎమ్మార్వో రవీందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి అనే కొత్త పోర్టల్ ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ పోర్టల్ రైతులకు, ప్రజలకు సులభతరంగా ఉండడానికి ప్రవేశపెట్టిందని ఈ పోర్టల్ ద్వారా రైతులకు అత్యంత మెరుగైన సేవలు అందుతాయని రెవెన్యూ డిపార్ట్మెంట్ తరపున ఆశిస్తున్నామని అన్నారు. ఈ పోర్టల్ తయారు చేయడానికి అహర్నిశలు కృషి చేసిన అధికారులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు . ఈ భూభారతి పోర్టల్ గురించి రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నరన్నారు . ఇందులో భాగంగా రేపు పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో బ్రాహ్మణపల్లి రైతు వేదికలో భూ భారతి గురించి అవగాహన సదస్సు మండలంలోని ప్రజలకు రైతులకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు హాజరవుతున్నారని. కాబట్టి రేపటి అవగాహన సదస్సు బ్రాహ్మణపల్లి రైతువేదిక లో 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. భూభారతి అవగాహన సదస్సును మండలంలోని రైతులు, ప్రజలు విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్ ఐ సతీష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి



మంథని రూరల్ (ఆకాంక్ష న్యూస్) : ఈనెల 21న సికింద్రాబాద్ లోని సీతాఫల్ మండిలో రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీకి అధిక సంఖ్యలో ఉద్యమకారులు హాజరై విజయవంతం చేయాలని ఫోరం డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పాల్గొన్న ఉద్యమ కారులందరూ అధిక సంఖ్యలో ఈ సమావేశానికి హాజరై తమ మద్దతును తెలుపుతూ హాజరుకావాలని కోరారు.

## పరిపాలన చేతకాక...

# ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు

- ప్రభుత్వ అన్యాయాలను,అరాచకాలను ప్రశ్నించే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ -గోదావరిఖనిలో కేసు నమోదయితే కరీంనగర్ కు ఎందుకు తిప్పుతున్నారు - బీఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్





గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతకాక... ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులను బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన నల్ల బాలుపై అక్రమ కేసులు పెట్టడాన్ని ఆయన ఖండించారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...అక్రమ కేసులు పెట్టి అరాచకాలకు తెర లేపారని విమర్శించారు. అలాగే ఉద్యమకారునిపై ఉమ్మడి జిల్లాలో పోలీసులు కేసులు నమోదు చేశారన్నారు. గోదావరిఖని ఫోటో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు అయితే కరీంనగర్ కి ఎందుకు తిప్పుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ క్రమంలో గోదావరిఖని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నారని . ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన హైదరాబాద్ లీగల్ టీం సభ్యులు ఈ రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. ఎక్కడ అన్యాయం జరిగిన ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. గత మూడు రోజులుగా బీఆర్ఎస్ ఉద్యమకారుల పై అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆరోపించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఈ అరాచకాలకు తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఇలాంటి చర్యలు మానుకోపోతే రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమని పోలీసులకు బుద్ధి చెప్పక తప్పదు అన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం కవ్వింపు చర్యలకు మానుకోవాలని హెచ్చరించారు.

# నేత్రదానంతో 'ప్రత్యూష' ఇద్దరికీ చూపు..!

- ఆత్మహత్య చేసుకున్న కూతురు
- పుట్టెడు దుఃఖంలో తల్లిదండ్రులు
- బిడ్డ జ్ఞాపకాలను బతికించేందుకు నేత్రదానం
- అవగాహన కల్పించిన సదాశయ ఫౌండేషన్





గోదావరిఖని టౌన్ (ఆకాంక్ష న్యూస్) : బిడ్డ చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు... ఇద్దరు అంధులకు కంటి చూపును ప్రసాధించడానికి ఆమె నేత్రాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు. గోదావరిఖని పవర్ హౌజ్ కాలనీకి చెందిన చుంచు విఠల్, బస్ స్టాండ్ ముందు జ్యోతి టీ స్టాల్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇద్దరు కూతుళ్లకు పెళ్లిళ్లు చేసిన విఠల్, నిర్మల దంపతులు.. పీజీ చదివిన చిన్న కూతురు ప్రత్యూష(26)కు కూడా మంచి సంబంధం చూసి పెళ్లి చెయ్యాలని ఆశపడ్డారు. అందరితో అన్యోన్యంగా ఉండే ప్రత్యూష, మంగళవారం రాత్రి, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బిడ్డ అకాలమరణంతో తల్లిదండ్రులతోపాటు మృతురాలి అక్కలు, బావలు శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రత్యూష నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు కంటి చూపును ప్రసాదించ వచ్చని, ఇద్దరు అంధులతో ఈ లోకాన్ని ఆమె కళ్ళు సజీవంగా చూస్తూనే ఉంటాయని తల్లితండ్రలకు సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన కుటుంబ సభ్యులు ప్రత్యూష నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. దీంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో ప్రత్యూష నేత్రాలను సేకరించి, హైదరాబాదుకు తరలించారు. అనంతరం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ నుంచి వచ్చిన అభినందన పత్రాన్ని వన్ టౌన్ ఎస్సై భీమేష్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేసి అభినందించారు. విషాదంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు పంచడానికి నేత్రదానం చేయడానికి ముందుకు కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రవణ్ కుమార్, లింగమూర్తి, మెరుగు భీష్మాచారి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, సలహాదారులు నూక రమేశ్, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అనంతరాములు, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలిపి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



# కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కుట్రలు చేస్తున్న బిజెపి పార్టీ

- మూతపడిన పత్రిక పై రాజకీయం చేస్తున్న హెూం మంత్రి అమిత్ షా...
- కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ పట్టణ అధ్యక్షులు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్

గోదావరిఖని టౌన్ (ఆకాంక్ష న్యూస్) : రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బిజెపి ప్రభుత్వం రాహుల్ గాంధీ, సోనియాగాంధీపై కుట్రలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ పట్టణ అధ్యక్షులు బొంతల రాజేష్, తిప్పారావు శ్రీనివాసులు ఆరోపించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... 1938లో నెహ్రూ స్థాపించిన నేషనల్ హైరాల్డ్ పత్రిక ఆర్థిక ఇబ్బందులతో 2008లో మూతపడడం జరిగిందని కానీ ఇప్పుడు నేషనల్ హెరాల్డ్ కేసును 2012లో బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యస్వామి వేసి గత 12 సంవత్సరాలుగా రాహుల్ గాంధీ సోనియా గాంధీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారన్నారు. వారిని ఇరకాటంలో పెట్టే అందుకే బిజెపి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదరణ చూసి ఓర్వలేని ప్రధాని నరేంద్ర మోడీ, హెూం మంత్రి అమీషా మూతపడిన పత్రికపై రాజకీయం చేస్తూ నేషనల్ హెరాల్డ్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ పేరును చార్జిషీట్ లో చేర్చి బిజెపి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపడం జరుగుతుందని మీడియా సమావేశంలో వారు వెల్లడించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీటి బాలరాజు, అల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అపోహలు వీడండి - కోనో కార్పస్ మొక్కలను సంరక్షించండి...

- కల్వకుర్తి నియోజకవర్గ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఇంచార్జ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి...



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :మానవాళి మనుగడకు ఆధారమైన మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కల్వకుర్తి నియోజకవర్గ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఇంచార్జ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణకు హరితహారం, పల్లె ప్రగతి లాంటి అద్భుతమైన కార్యక్రమాలలో భాగంగా నాటిన కోనో కార్పస్ మొక్కలపై లేనిపోని అపోహలు సృష్టించి వాటిని తొలగించడం దారుణమని అన్నారు. ఏ విధమైన శాస్త్రీయ ఆధారాలు లేకుండా ఏపుగా పెరిగిన కోనో కార్పస్ మొక్కలను నరికి వేయడం చాలా బాధాకరమైన విషయమని వాపోయారు.కోనో కార్పస్ మొక్కలపై కొన్ని సంవత్సరాలుగా వృక్ష శాస్త్రవేత్తలు ఏ ఆర్ రెడ్డి, మోహన్ రావు, బి.యన్.రెడ్డి, లక్ష్మణ రెడ్డి పరిశోధనలు చేసి ఈ మొక్కల వలన మానవ మనుగడకు ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేసినట్లు తెలిపారు. కోనో కార్పస్ మొక్కలు మిగతా మొక్కల కంటే ఎక్కువగా కార్బన్ డయాక్సైడ్ ను తీసుకొని మానవ మనుగడకు ఆధారమైన ఆక్సిజన్ ను ఎక్కువ మోతాదులో అందిస్తుందని వివరించారు. భూగర్భ జలాలను అధికంగా తీసుకుంటుందని, అదేవిధంగా ఆక్సిజన్ ను తీసుకొని కార్బన్ డయాక్సైడ్ ను విడుదల చేస్తుందనే కృత్రిమ అపోహలను ఎవరు నమ్మొద్దని సూచించారు. తెలుగు రాష్ట్రాలలో ఈ అపోహలను నమ్మి ఇప్పటికే చాలా మొక్కలు నరికారని ఇకపై ఇలాంటి చర్యలకు స్వస్తి పలకాలని కోరారు. బుధవారం మండల కేంద్రంలో వన ప్రేమికులతో కలిసి రోడ్డు విభాగ్యనిపై నరకబడిన కోనో కార్పస్ మొక్కల వద్ద ప్లకార్డులు ప్రదర్శించి అవగాహన కల్పించారు. మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పచ్చదనం భవిష్యత్తు తరాలకు మనమందించే వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వన ప్రేమికులు సిద్ది గారి దాసు,మూడ రవి, గూడెపు మహేష్,గురిగళ్ళ కృష్ణ,విక్రం,రాము గౌడ్ ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్ అల్లర్లలో మృతి చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా

## పదిలక్షల చొప్పున ముగ్గురికి సిఎం ఎక్స్‌గ్రేషియా ప్రకటన

(ఆకాంక్ష న్యూస్)

కోల్‌కతా, ఏప్రిల్16 : వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లతో గత కొద్ది రోజులుగా బెంగాల్ అట్టుడుకుతోంది. వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున ముస్లింలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. పలు చోట్ల హింస చెలరేగడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయాలయ్యాయి. ఇక పోలీస్ బలగాలు రంగంలోకి దిగి లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టారు.

# వరుసగా రెండోరోజూ ఈడి విచారణకు వాద్రా

## - భర్త వెంట వచ్చిన ప్రియాంక గాంధీ



(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : హరియాణా భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా రాబర్ట్ వాద్రా వరుసగా రెండోరోజు ఇడి ముందు హాజరయ్యారు. ఇది కక్షపూరిత కేసని అన్నారు. ఎప్పుడో పాత కేసులో మళ్లీ ఇప్పుడు విచారణ ఏమిటని ప్రశ్నించారు. రాబర్ట్ వాద్రా బుధవారం మరోసారి ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి వాద్రాకు ఈడీ మంగళవారం నోటీసులు జారీ చేసి తమముందు హాజరుకావాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. నోటీసులు అందిన అనంతరం ఆయన నడుచుకుంటూ కార్యాలయానికి వెళ్లారు. దాదాపు ఐదు గంటల పాటు- ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేయగా.. బుధవారం కూడా హాజరుకావాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే ఆయన తాజాగా ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు. ఈసందర్భంగా వాద్రా లోపలికి వెళ్తుండగా ప్రియాంక ఆలింగనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం వాద్రాను అధికారులు విచారిస్తున్నారు. ప్రియాంక కార్యాలయంలోని వెయిటింగ్ రూమ్‌లో ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇదిలాఉండగా.. విచారణకు హాజరయ్యే సమయంలో వాద్రా ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది చాలా దురదృష్టకరం. ప్రభుత్వ తప్పిదాలను బయటకు చెప్పేవారిపై ఈడీతో సహా ఇతర ఏజెన్సీలు దాడులు చేస్తున్నాయి. దీన్ని దేశంలోని ప్రతిఒక్కరూ గమనిస్తున్నారు. ఈ ఏజెన్సీలపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలా చేస్తున్నారు. నాపై చేస్తున్న తప్పుడు ఆరోపణలకు వ్యతిరేకంగా నేను పోరాటం చేస్తున్నా. అందుకే ఇది జరిగింది. ప్రజలు నాతో ఉన్నారు. వారు నన్ను రాజకీయాల్లో చూడాలను కుంటున్నారని వాద్రా పేర్కొన్నారు. ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో గుర్గావ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్‌ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. డీఎల్‌ఎఫ్‌కు రూ.58 కోట్ల భారీ లాభంతో విక్రయించడంతో మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఈడీ విచారణ జరుపుతోంది.

# అక్రమ వసలదారులకు ట్రంప్ బంపర్ ఆఫర్

## - స్వీయ బహిష్కరణ పథకం అందచేస్తామని ప్రకటన

## - విమాన ఖర్చులతో పాటు, దారి బత్తెం ఇస్తామని వెల్లడి



(ఆకాంక్ష న్యూస్)

వాషింగ్టన్, ఏప్రిల్16 : అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు ఇన్నాళ్లూ కఠిన నిబంధనలు అమలు చేస్తూ వచ్చిన అమెరికా ప్రభుత్వం.. తాజాగా వారికి ఓ బంపర్‌ఆఫర్ ఇచ్చింది. ఎవరైతే స్వచ్ఛందంగా అమెరికా వీడి తమ స్వదేశానికి వెళ్లిపోతారో.. వారికి విమాన టికెట్లతో పాటూ కొంత ఆర్థిక సాయం కూడా చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అమెరికా నుంచి బయటికి పంపించడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. అమెరికాలోని వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ దేశం విడిచివెళ్లేవారికి విమాన ఛార్జీలు, స్టైఫండ్‌ను అందిస్తున్నట్లు- చెప్పారు. ఈ సందర్భంగా యాంకర్ ట్రంప్‌కు ఓ వీడియో చూపించారు. ఓ వ్యక్తి 20 ఏళ్ల క్రితం చట్టవిరుద్ధంగా అమెరికాకు వచ్చాడని, ప్రస్తుతం అతికి పిల్లలు కూడా ఉన్నారని ఆ వీడియో సారాంశం. తాను ఓటు వేయలేకపోయినా, తాను ట్రంప్‌కు మద్దతు ఇచ్చేవాడినని ఆ వ్యక్తి తెలిపారు. ఈ వీడియో చూసిన ట్రంప్.. ఇలాంటి వ్యక్తిని తమ దేశంలో ఉంచుకోవాలని అనుకున్నట్లు- చెప్పారు. ఇలాంటి వారి వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా చెప్పారు. వలసదారులను దేశం నుంచి పంపించడమే తమ ప్రథమ లక్ష్యమని, అయితే వారు ఉండడానికి అర్హులని తేలితే.. తిరిగి వెనక్కి తీసుకురావడానికి కూడా అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. స్వీయ బహిష్కరణకు తుది ఉత్తర్వులు పొంది కూడా 30 రోజులు దాటి అమెరికాలో నివసిస్తున్న వారికి రోజుకు 998 డాలర్లు జరిమానాగా విధిస్తామని అమెరికా ప్రభుత్వం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్వీయ బహిష్కరణ వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. స్వతహాగా దేశాన్ని విడిచిపెట్టి వెళ్లాలనేకునే వారికి సాయం అందిస్తామని చెప్పారు. తమ దేశాలకు వెళ్లే క్రమంలో చార్జీలను భరించలేకపోతే.. సబ్సిడీ విమాన సర్వీసుకు కూడా అర్హులవుతారని అధికారులు పేర్కొన్నారు.

# తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

## ఈదురుగాలులతో వానలు పడే అవకాశం

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, ఏప్రిల్ 16 : తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని తెలిపింది. కొన్ని జిల్లాల్లో బుధవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, మరికొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. రాగల మూడు రోజులు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందంది. నైరుతి బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టం నుంచి 1.5 కి.మీ.ఎత్తులో కొనసాగిన ఉపరితల ఆవర్తనం.. బలహీన పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. బుధవారం సైతం హైదరాబాద్ మహానగరంలో ఉదయం నుంచి ఎండలు మండిపోయాయి. మధ్యాహ్నం వరకు ఇదే పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. ఇక వాతావరణంలో తేమ శాతం బాగా తగ్గిపోయింది. ఇక నీటి ఎద్దడి సైతం ప్రజలును తీవ్ర ఇబ్బందికి గురి చేస్తోంది. గురువారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

# ఉర్దూ దేశీయ భాషే

## - దానిని తిరస్కరించే అధికారం లేదు

## - ఓ కేసులో సుప్రీం కోర్టు స్పష్టీకరణ



(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, ఏప్రిల్16 : సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్ర లోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ఉండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పు ఇచ్చింది. ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీ-షన్‌ను కోర్టు కొట్టివేసింది. పాటూరు పట్టణంలో ఆయన మాజీ కౌన్సిలర్. పాటూరు మున్సిపల్ కౌన్సిల్ నేమ్‌బోర్డును ఉర్దూలో రాయడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఉర్దూ భాష పుట్టింది ఇండియాలోనే అని, కానీ ఆ భాష ముస్లింలకు సొంతమైందని కోర్టు పేర్కొన్నది. హిందువులకు హిందీ భాషను, ముస్లింలకు ఉర్దూ భాషను బ్రిటీ-ష్ పాలకులు అంటగట్టారని కోర్టు తెలిపింది. అయితే ఉర్దూ భాష గురించి చర్చించే సందర్భం ఇది కాదు అని, కానీ హిందీ, ఉర్దూ భాషలు మిక్స్ అయ్యాయని, హిందీ భాష ఎక్కువ శాతం సంస్కృత భాషగా.. ఉర్దూ భాష పర్షియన్ భాషగా గుర్తింపు తెచ్చుకున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. కానీ బ్రిటీష్ పాలకులు మతం ఆధారంగా రెండు భాషలను విభజించినట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. ఇప్పుడు హిందీ భాషను హిందువుల భాషగా, ఉర్దూ భాషను ముస్లింల భాషగా అర్థం చేసుకుంటున్నారని కోర్టు తెలిపంది. చాలా దయనీయమైన పరిస్థితి ఎదురైందని, వాస్తవానికి ఐకమత్యం నుంచి విభజన ఏర్పడిందని కోర్టు పేర్కొన్నది. ఉర్దూ భాషకు ఇండియాలో ఆనవాళ్లు ఉన్నాయని, ఒక మతానికి ఆ భాషను ఆపాదించలేమని కోర్టు తెలిపింది. ఉర్దూ భాషను ఓ ఏలియన్‌గా భారతీయులు చూస్తున్నారని, కానీ ఇది నిజం కాదు అని, మరాఠీ.. హిందీ భాషల తరహాలోనే ఉర్దూ భాష కూడా ఇండో-ఆర్యన్ లాంగ్వేజే అని కోర్టు తెలిపింది. ఉర్దూ భాష ఈ నేలపైనే పుట్టినట్లు కోర్టు చెప్పింది. ఆ భాష ఇక్కడే అభివృద్ధి చెంది, వర్ధిల్లినట్లు కోర్టు పేర్కొన్నది. శతాబ్ధాల నుంచి ఆ భాష మరింత పదునెక్కిందని, ఎంతో మంది కవులకు చాలా ఇష్టమైన భాషగా మారినట్లు- కోర్టు వెల్లడించింది. మహారాష్ట్ర లోకల్ అథారిటీ లాంగ్వేజ్ యాక్టు 2022 ప్రకారం ఉర్దూ భాషను వాడరాదు అని పిటీ-షనర్ కోర్టులో వాదించారు. కానీ ఆ చట్టం ప్రకారం ఉర్దూను నిషేధిత భాషగా చూడలేమని సుప్రీంకోర్టు చెప్పింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం మరాఠీ, ఉర్దూ భాషలు ఒక్కటే అని కోర్టు పేర్కొన్నది.

# ఆర్మీ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## - ఉద్యోగాలు సాధించి దేశ భద్రత, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలి - గోదావరిఖని ఏసీపీ రమేష్






గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : అగ్ని వీర్ రిక్రూట్ మెంట్ టెస్టులో ఉత్తీర్ణతను సాధించేందుకు అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ సూచించారు. గోదావరిఖని %జజు=% క్లబ్ లో అగ్ని వీర్ ఆర్మీ రిక్యూమెంట్ ఫిజికల్, రాత పరీక్షకు సన్నదం అయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణలో భాగంగా స్టడీ మెటీరియల్ ను ఏసీపీ రమేష్,సీఐ ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. అగ్నివీర్ ద్వారా ఇండియన్ ఆర్మీ వింగ్‌లోకి రిక్రూట్‌మెంట్ కోసం జిల్లాలో అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు రాత పరీక్ష, దేహదారుడ్య శిక్షణను అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్టేడియంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ల పర్యవేక్షణలో రన్నింగ్, మెడికల్, ఇతర ఫిజికల్ టెస్టులు అర్హత సాధించడానికి అన్ని రకాల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అదే విదంగా రాత పరీక్షల కోసం శిక్షణ ఇస్తామన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోని ఉద్యోగ సాధనకై పట్టుదలతో నిరంతర శ్రమతో కష్టపడి అందరు ఉద్యోగాలు సాధించి దేశ భద్రత, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలని, తమ పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలని, ఉద్యోగాలు సాదించాలనే తల్లిదండ్రుల కోరికను నెరవేర్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, ఇంచార్జి మహిపాల్‌రెడ్డి, టీచింగ్ ఫాకల్టీ పాల్గొన్నారు

# ఆరోగ్యం

## చియా , సబ్జా..సమ్మర్ లో ఏది తీసుకోవడం ఉత్తమం?



సాధారణంగా ఎండాకాలం వచ్చిందంటే చాలు వేడి కారణంగా శీరరం డీహైడ్రేట్ అవడం(శరీరంలో నీటి శాతం లేకపోవడం),నీరసం రావడం వంటి సమస్యలు స్టార్ట్ అవుతుంటాయి. ఈ సీజన్ లో శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్ గా ఉంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఇందుకోసం మీ ఆహారంలో చియాసీడ్స్, సబ్జా గింజలు వంటి ప్రత్యేకమైన సూపర్ ఫుడ్స్ ని చేర్చుకుంటే మంచి ఫలితాలు పొందొచ్చు. చియా సీడ్స్, సబ్జా గింజలు రోండూ చూడటానికి ఒకేలా ఉంటాయి కానీ వాటిలో పోషకాలు,ఆరోగ్య ప్రనయోజనాలు మాత్రం వేర్వేరుగా ఉంటాయి. అయితే సమ్మర్ సీజన్ లో ఆరోగ్యానికి ఏది ఎక్కువగా మేలు చేస్తుందో ఇప్పుడు చూద్దాం. చియా గింజలతో ఆరోగ్య ప్రయోజనాలు చియా గింజల్లో ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్ ,యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి నీటిని పీల్చుకొని జెల్ మాదిరి మారతాయి. దీనిని తీసుకోవడం వల్ల కండునిండిన భావన కలుగుతుంది..దీంతో అతిగా తినడం తగ్గిపోయి బరువు తగ్గడానికి సహాయపడుతుంది. శరీరానికి అవసరమైన శక్తిని అందించి నీరసం రాకుండా కాపాడతాయి. రక్తంలో షుగర్ లెవల్స్ ని స్థిరీకరించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చియా గింజలను నీటిలో నానబెట్టి,జ్యూసులు లేదా పెరుగులో కలిపి తీసుకోవచ్చు.

సబ్జా గింజలతో లభించే ప్రయోజనాలు సబ్జా గింజలు శరీరాన్ని చల్లబర్చే గుణాలను కలిగి ఉంటాయి. వీటిలో ఐరన్, ఫైబర్, మెగ్నీసియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. సబ్జా గింజలను తీసుకోవడం వల్ల శరీరంలో వేడి తగ్గి డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుంది. మలబద్దకం సమస్యను తగ్గించడంలో, జీర్ణక్రియను మెరుగుపర్చడంలో కూడా సబ్జా గింజలు సహాయపడతాయి. సబ్జా గింజలను నీళ్లల్లో నానబెట్టి, నిమ్మరసం, మజ్జిగ, ఫలూదా వంటి చల్లని డ్రింక్స్ లో కలుపుకొని తాగొచ్చు. షుగర్ పేషెంట్లకు కూడా సబ్జా గింజలను తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.

సమ్మర్ లో ఏది ఎక్కువ మేలు చేస్తుంది సబ్జా గింజలు, చియా గింజలు రెండూ ఆరోగ్యానికి అనేకరకాలుగా ప్రయోజనాలు అందించేవే అయినప్పటికీ సమ్మర్ లో సబ్జా గింజలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. ఎందుకంటే సబ్జా గింజలు శరీరాన్ని సహజంగా చల్లబరుస్తాయి. ఇవి శరీరానికి త్వరగా నీటిని అందించి డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడతాయి. సబ్జా గింజల ఈ ప్రత్యేక లక్షణాల కారణంగా సమ్మర్ లో దీనిని తీసుకోవడం ఉత్తమంగా ఉంటుంది. త్వరగా శరీరానికి హైడ్రేషన్ అందించే సామర్థ్యం ఉంటుంది కాబట్టి వీటిని ఎండాకాలంలో తీసుకోవడం చాలా చాలామందిదని నిపుణులు సూచిస్తున్నారు. అయితే సమ్మర్ లో అప్పుడప్పుడూ చియా విత్తనాలను కూడా తీసుకోవడం కూడా మంచిదని తెలిపారు.

## సమ్మర్ స్పెషల్ డ్రింక్..

### మ్యాంగో ఫ్రూటీని ఇంట్లోనే ఈజీగా ఎలా చేసుకోవచ్చో చూడండి

సమ్మర్ లో ఎండల దెబ్బకి చల్లగా ఏదైనా తాగాలని అనిపించడం సహజం. వేసవికాలంలో సాధారణంగా రోడ్డుమీద వెళ్తూ ఏదైనా షాపు దగ్గర ఆగినప్పుడో లేదా ఏదైనా స్టోర్ కి వెళ్లినప్పుడు అక్కడ ఫ్రిడ్జ్ లలో కనిపించే ఫ్యాకెట్ మ్యాంగో ఫ్రూటీ తాగుతుంటారు చాలామంది. చిన్నపిల్లలు అయితే ఎక్కువగా వీటిని ఇష్టపడుతుంటారు. అయితే ఫ్యాకేజ్డ్ ఫ్యూటీ కన్నా ఇంట్లోనే దానిని మించిన టేస్ట్ తో నేచురల్ మ్యాంగో ఫ్రూటీని నిమిషాల్లో తయారుచేసుకోవచ్చు. ఇంట్లోనే టేస్టీ మ్యాంగో ఫ్రూటీని తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు, తయారీ విధానం ఇప్పుడు చూద్దాం.

హెూంమేడ్ మ్యాంగో ఫ్రూటీ తయారీకి కావలసిన పదార్థాలు – పండిన మామిడికాయ –తోతాపురి మామిడికాయ –చక్కెర –నీళ్లు – మ్యాంగో ఎసెన్స్.

మ్యాంగో ఫ్రూటీ తయారీ విధానం –ముందుగా రెండు పండిన మామిడిపండ్లను చెక్కు తీసి ముక్కలుగా కట్ చేసుకొని వాటిని ఓ బౌల్ లో వేసి పక్కనపెట్టుకోవాలి. –ఇప్పుడు ఉప్పు కారం అద్దుకొని తినే తోతాపురి మామడికాయను ఒకదాన్ని తీసుకొని దాని చెక్కు తీసి ముక్కలుగా కట్ చేసుకోండి. –ఇప్పుడు ఓ కుక్కర్ లో మొత్తం మామిడికాయల ముక్కలు, 1 కప్పు చక్కెర, 1 లీటర్ నీళ్లు పోసి మూతపెట్టండి. –కుక్కర్ ని స్టవ్ మీద పెట్టి మీడియం మంటమీద 5 విజిల్స్ వచ్చేదాకా ఉడకనివ్వాలి. –స్టీమ్ పోయిన తర్వాత ఉడికిన మామిడిముక్కలను మెత్తగా గ్రైండ్ చేయాలి.

–తర్వాత జల్లెడలో దీనిని పోసి వడగట్టి తీసుకోవాలి. పిప్పిని పడేయాలి. ఇప్పుడు ఓసారి తీపి చెక్ చేసుకొని కావాలనుకుంటే పొడి చేసిన పంచదారను వేసి బాగా కలపండి. –తర్వాత అందులో 5 బొట్లు మ్యాంగో ఎసెన్స్ ఇందులో వేసి కలపాలి. –తర్వాత అందులో




అరలీటరు దాకా నీళ్లు పోసి చిక్కదనాన్ని అడ్జెస్ట్ చేసుకోండి. అంతే మ్యాంగో ఫ్రూటీ రెడీ. దీనిని కనీసం నాలుగు గంటలు చల్లార్చి తర్వాత తాగితే అద్భుతంగా ఉంటుంది.

ఆరోగ్య ప్రయోజనాలు మ్యాంగో ఫ్రూటీ వేసవిలో శరీరాన్ని చల్లబరుస్తుంది,డీహైడ్రేషన్ నుంచి రక్షిస్తుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది..ఇది జీర్ణక్రియను మెరుగుపర్చడంలో,ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడంలో సహాయపడుతంది. ఇందులో నేచురల్ షుగర్ ఉంటుంది కాబట్టి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది.




ఇందులో ఉండే విటమిన్ ఏ చర్మ ఆరోగ్యాన్ని,కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులోని పొటాషియం రక్తపోటుని నియంత్రిస్తుంది,గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అయితే మ్యాంగో ఫ్రూటీని మితంగా తాగడం మంచిది. ఇందులో చక్కెర శాతం ఎక్కువ ఉంటుంది కాబట్టి షుగర్ వ్యాధి ఉన్నోళ్లు దీనిని తాగే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం ఉత్తమం.

## అమెరికన్ చాప్ సుయ్ ఎప్పుడైనా తిన్నారా?




సాధారణంగా సాయంత్రం అయితే మనదేశంలో చాలామంది తినే స్నాన్ ఐటమ్స్ లో నూడిల్స్ ఒకటి. అయితే నూడిల్స్ తో తయారుచేసే అమెరికన్ చాప్ సుయ్ ఎప్పుడైనా తిన్నారా? పెద్ద పెద్ద రెస్టారెంట్లలో దొరికి ఈ అమెరికన్ చాప్ సుయ్ ను టేస్ట్ చేయాలంటే భారీగా ఖర్చుపెట్టాల్సిందే. అయితే చాలా తక్కువ ఖర్చుతో దీనిని ఇంట్లోనే సులభంగా తయారుచేసుకోవచ్చు. దీనిని చేయడానికి పెద్ద సమయం కూడా పట్టదు. రెస్టారెంట్ స్టైల్ లో అమెరికన్ చాప్ సుయ్ ని ఇంట్లోనే తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

అమెరికన్ చాప్ సుయ్ తయారీకి కావలసిన పదార్థాలు –రోల్ నూడిల్స్ –ఆయిల్ –మొక్క జొన్న పిండి –మైదా పిండి –వెల్లుల్లి తరుగు –స్ప్రింగ్ ఆనియన్స్ తరుగు –ఉల్లిపాయ –క్యాబేజీ రేకులు – క్యాప్సికమ్ –టమాటో కెచప్ –రెడ్ చిల్లీ సాస్ –వెనిగర్ –డార్క్ సోయా సాస్ –క్యారెట్ ముక్కలు –రోజ్మేరీ పొడి –వైట్ పెప్పర్ పొడి –మిరియాల పొడి –నీళ్లు.

అమెరికన్ వెజ్ చాప్ సుయ్ తయారీ విధానం –ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి అందులో కొంచెం నీళ్లు,ఉప్పు వేసి మరగనివ్వాలి. –తర్వాత అందులో ఓ చిన్న రోల్ నూడిల్స్ ని వేసి అవి 80 శాతం వరకు ఉడికించుకోవాలి. –80 శాతం ఉడికిన నూడిల్స్ ని ఓ ప్లేట్ లోకి తీసి పెట్టుకోండి. దానిమీద ఓ టీస్పూన్ ఆయిల్ చల్లినట్లు వేసి నూడిల్స్ ను పూర్తిగా చల్లారనివ్వాలి. –తర్వాత నూడిల్స్ మీద 1 టేబుల్ స్పూన్ మైదా చల్లుకొని చేతితో బాగా కలపండి. –తర్వాత స్టవ్ మీద బాండీలో ఆయిల్ వేడి చెయ్యాలి. ఆయిల్ వేడయ్యాక అందులో ప్లేట్ లో పక్కన ఉంచిన నూడిల్స్ ను కారప్పూస చుట్టులా చుడుతూ వేయాలి. –మీడియం మంట మీద క్రిస్పీగా లేత బంగారు గోధుమరంగులోకి వచ్చేదాకా ఫ్రై చేశాక దానిని ఓ ప్లేట్ లోకి తీసి పక్కనపెట్టుకోండి.

–ఇప్పుడు స్టవ్ మీద బాండీలో 2 టేబుల్ స్పూన్ల ఆయిల్ వేడి చేసి అందులో 1 టేబుల్ స్పూన్ వెల్లుల్లి తరుగు, 2 టేబుల్ స్పూన్ల స్ప్రింగ్ ఆనియన్స్ తరుగు వేసి పెద్ద మంట మీద వెల్లుల్లి బంగారు గోధుమరంగులోకి వచ్చేదాకా ఫ్రై చెయ్యాలి. –తర్వాత అందులో సగం క్యారెట్ ముక్కలు, సగం ఉల్లిపాయల రేకులు, అరకప్పు క్యాబేజి రేకులు, అరకప్పు ఎర్ర,పచ్చ,పసుపు క్యాప్సికమ్ ముక్కలు వేసి పెద్ద మంట మీద 2 నిమిషాలు వేయించాలి. –తర్వాత అందులో 3 టేబుల్ స్పూన్ల టమాటో కెచప్, 1 టేబుల్ స్పూన్ రెడ్ చిల్లీ సాస్, 1 టీస్పూన్ డార్క్ సోయా సాస్, 1 టీస్పూన్ వెనిగర్ వేసి ఒక నిమిషం పాటు బాగా ఫ్రై చెయ్యండి. –తర్వాత అందులో 350 %ఎశ్రీ% నీరు పోసి పెద్ద మంట మీద ఉడకనివ్వాలి. –ఉడుకుతున్నప్పుడే అందులో చాలా కొద్దిగా ఉప్ప, 1 టీస్పూన్ రోజ్మేరీ పొడి, 1 టీస్పూన్ వైట్ పెప్పర్ పౌడర్, అర టీస్పూన్ మిరియాల పొడి వేసి 2 నిమిషాలపాటు హై ఫ్లేమ్ మీద ఉడికించాలి. –తర్వాత ఓ చిన్న కప్పులో 1 టేబుల్ స్పూన్ మొక్కజొన్న పిండి,పావుకప్పు నీళ్లు పోసి ఉండలు లేకుండా బాగా కలిపి ఆ మిశ్రం మొత్తాన్ని స్టవ్ మీద పాన్ లో కొద్ది కొద్దిగా కలుపుతూ పోయాలి. 1 నిమిషం తర్వాత స్టవ్ మీదనుంచి పాన్ దించేయాలి. – ఇప్పుడు వేయించి ప్లేట్ లో ఉంచిన నూడిల్స్ సగం మునిగేదాకా ఈ సాస్ మిశ్రమం పోస్తే తినడానికి అమెరికన్ చాప్ సుయ్ రెడీ.

## పెళ్లిళ్ల స్పెషల్ పనసకాయ బిర్యానీ




పనసకాయ బిర్యానీ తయారీకి కావలసిన పదార్థాలు – పనసకాయ ముక్కలు –అల్లం – వెల్లుల్లి –మిరియాలు –ధనియాలు –సోంపు –బిర్యానీ ఆకు –అనాస పువ్వు –జాపత్రి.

–జీలకర్ర –యాలకలు – లవంగాలు –దాల్చిన చెక్క –పత్తర్ పూల్ –ఆయిల్ –బాస్మతి బియ్యం –టమాటో –పచ్చిమిర్చి –ఉల్లిపాయ –స్టార్ అనాస –పుదీనా –కొత్తిమీర –పెరుగు –పాలు –నిమ్మరసం –బాస్మతి బియ్యం –నెయ్యి.

పనసకాయ బిర్యానీ తయారీ విధానం –ముందుగా పచ్చి పనసకాయ ముక్కలను మజ్జిగలో రాత్రంతా నాననెట్టాలి. –తర్వాత స్టవ్ మీద బాండీ లేదా మూకుడు పెట్టి అందులో 1 టేబుల్ స్పూన్ మిరియాలు, 1 టేబుల్ స్పూన్ ధనియాలు, 1 టేబుల్ స్పూన్ సోంపు, 1 బిర్యానీ ఆకు, 2 అనాస పువ్వులు, 1 జాపత్రి, 1 టేబుల్ స్పూన్ జీలకర్ర 7 యాలకలు, 8 లవంగాలు,1 ఇంచు దాల్చిన చెక్క వేసి సన్నని సెగమీద వేయించాలి. –మసాలాలు సగంపైన వేగిన తర్వాత అందులో పత్తర్ పూల్(రాతి పువ్వు)కొద్దిగా వేసి వేయించాలి. –తర్వాత వీటన్నింటిని మిక్సీ గిన్నెలో వేసి అందులో కొంచెం అల్లం, 7 వెల్లుల్లి రెబ్బలు కూడా వేసి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేయాలి. –తర్వాత స్టవ్ మీద బాండీపెట్టి 4 టేబుల్ స్పూన్ ఆయిల్ వేడి చేసి అందులో నానబెట్టిన పనస ముక్కలను వేయండి. అవి మెత్తబడి లైట్ గోల్డెన్ బ్రౌన్ కలర్ లోకి వచ్చేదాకా వేయించి తీసి పక్కనపెట్టుకోండి. దీనికి 5 నిమిషాల టైం పడుతుంది. –తర్వాత స్టవ్ మీద అడుగు మందంగా ఉండే గిన్నెలో 5 టేబుల్ స్పూన్ల ఆయిల్ పోసి అది వేడయ్యాక అందులో 1 టీస్పూన్ జీలకర్ర, 4 లవంగ మెగ్గలు, 1 ఇంచు దాల్చిన చెక్క, 4 దంచిన యాలకలు,2 స్టార్ అనాస వేసి వేయించి అందులో పొడవుగా,సన్నగా చీరిన 200 గ్రాముల ఉల్లిపాయలు, 4 పొడవుగా చీరిన పచ్చిమిర్చి,కొద్దిగా ఉప్పు వేసి మూతపెట్టి వేయించుకోండి –ఉల్లిపాయలు మెత్తబడిన తర్వాత అందులో రాత్రంతా నానబెట్టిన అరకప్పు డబుల్ బీన్స్ వేసి మగ్గనివ్వాలి. –తర్వాత అందులో 1 టమాటో తరుగు, కొద్దిగా కొత్తిమీర తరుగు, కొద్దిగా పుదీనా తరుగు, ఒకటిన్నర టీస్పూన్ కారం, అర టీస్పూన్ పసుపు, 50%ఎశ్రీ% నీరు పోసి మెత్తం కలపండి. –తర్వాత అందులో ముందుగా గ్రైండ్ చేసి ఉంచిన మసాలాల పేస్ట్ వేసి కొద్దిగా నీళ్లు కూడా పోసి నీరు పైకి తేలేంతవరకు ఉడికించాలి.







# ఆ డైరెక్టర్ తమన్నా సెంటిమెంట్ కొనసాగిస్తాడా..?



సినిమా వాళ్ల సెంటిమెంట్స్ లో భాగంగా ఫలానా డైరెక్టర్ తన ప్రతి సినిమాలో ఆ హీరోయిన్ ని తీసుకుంటాడు తెలుసా అన్న విధంగ వార్తలు వచ్చేలా చేస్తాయి. ఇది ఆ దర్శకులు సెంటిమెంట్ లేదా ఆ హీరోయిన్ లక్కీ ఛార్మ్ గా భావిస్తారు కాబట్టే కొనసాగిస్తారు. హీరో, హీరోయిన్ కాంబినేషన్, డైరెక్టర్ హీరో కాంబినేషన్ ఎలానో.. డైరెక్టర్ హీరోయిన్ కాంబినేషన్స్ కూడా కొన్నిసార్లు వర్క్ అవుట్ అవుతుంది. ఐతే ఇలాంటి కాంబినేషన్స్ చాలా అరుదుగా ఏర్పడతాయి. ప్రస్తుతం ఈ సెంటిమెంట్ తో సినిమాలు చేస్తున్న దర్శకుల లిస్ట్ లో సంపత్ నంది ఉంటారు. ఆయన మొదటి సినిమా ఏమైంది ఈవేళ వదిలిపెడితే తర్వాత చేసిన రచ్చ నుంచి ఆయన చేసిన ప్రతి సినిమాలో తమన్నా హీరోయిన్ గా నటించింది. ఓదెల 1 లో సంపత్ నంది తమన్నాని మిస్ చేశాడు. అఫ్కోర్స్ అది ఆయన డైరెక్షన్ చేయలేదు కానీ అన్నీ ఆయనే దగ్గర ఉండి ఆ సినిమాకు చూశారు. ఇక ఓదెల 2 కి మళ్లీ తమన్నాని తీసుకొచ్చారు. రెండు దశాబ్దాల కెరీర్ లో తమన్నా ఇలా పూర్తిగా పాత్రలో ట్రాన్స్ ఫర్మ్ అయ్యి చేసిన సినిమాలు చాలా తక్కువ. నాగ సాధువుగా తమన్నా తన లుక్స్ తో ఆకట్టుకుంటుంది. తమన్నా లేకపోతే సంపత్ నంది సినిమాలు చేయడేమో అన్న రేంజ్ లో వీళ్ల కాంబినేషన్ గురించి మాట్లాడుకున్నారు. ఐతే ఓదెల 2 కన్నా ముందే సంపత్ నంది సాయి ధరం తేజ్ తో గాంజా శంకర్ చేయాల్సింది కానీ అది మధ్యలో ఆగిపోయింది. ఐతే గాంజా శంకర్ మిస్సైనా మరో సినిమా లైన్లో పెట్టాడు సంపత్ నంది. యువ హీరో శర్వానంద్ తో సంపత్ నంది సినిమా రాబోతుంది. ఈ సినిమా 1965 బ్యాక్ డ్రాప్ లో ఉంటుందని తెలుస్తుంది. ఐతే సంపత్ నంది సెంటిమెంట్ ప్రకారం శర్వా సినిమాలో కూడా తమన్నాని రిపీట్ చేస్తాడా అన్నది చర్చల్లో ఉంది. ఓదెల 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కి శర్వానంద్ గెస్ట్ గా వచ్చి తమన్నాతో కలిసి నటించాలని ఉందని చెప్పాడు. మరి శర్వాతో చేసే సినిమాకు సంపత్ మళ్లీ తమన్నా సెంటిమెంట్ రిపీట్ చేసినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని చెప్పొచ్చు. తమన్నా కూడా వచ్చిన ప్రతి ఛాన్స్ కాదనకుండా చేస్తుంది. శర్వానంద్ సంపత్ నంది సినిమాలో హీరోయిన్ గా ఛాన్స్ లేకపోయినా తమన్నా కనీసం స్పెషల్ సాంగ్ కోసం అయినా ఒప్పుకునే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు.

# చూడముచ్చటగా అందాల రాశి



'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ రాశి ఖన్నా. అంతకు ముందు తెలుగులో మనం, హిందీలో మద్రాస్ కేఫ్ సినిమాల్లో నటించింది. ఆ రెండు సినిమాలు పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. కానీ 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో నటిగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకోవడంతో పాటు, కమర్షియల్ బ్రేక్‌ను సొంతం చేసుకుంది. దాంతో ఈ అమ్మడు తెలుగు సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా బిజీ అయింది. అందమైన ఈ అమ్మడికి టాలీవుడ్‌లో యంగ్ హీరోలకు జోడీగా వరుస సినిమాలు చేసే అవకాశం దక్కింది. అంతే కాకుండా టైర్ 2 హీరోలకు మోస్ట్ వాంటెడ్‌గా మారింది. ఒకానొక సమయంలో కాస్త బరువు ఎక్కువగా ఉన్న రాశి ఖన్నా సౌత్ ఇండస్ట్రీలో సక్సెస్‌ల కోసం, ఆఫర్ల కోసం సన్నబడింది. సహజ పద్దతిలో వర్కౌట్స్ చేస్తూ బరువు తగ్గింది. బరువు తగ్గి, సన్నగా నాజూకుగా కనిపించడం ద్వారా టాలీవుడ్‌లో మరిన్ని సినిమాలను ఈ అమ్మడు సొంతం చేసుకుంది. రాశి ఖన్నా ఈ మధ్య కాలంలో తెలుగు సినిమాల కంటే హిందీ, తమిళ్ సినిమాల్లో నటిస్తోంది. ప్రస్తుతం తెలుగు కదా అనే ఒకే ఒక సినిమాలో నటిస్తోంది. ఆ సినిమాపై చాలా ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తుంది. హిందీలో ఈ అమ్మడు సినిమాలు చేసినా పెద్దగా ప్రయోజనం ఉండటం లేదు. తెలుగులో ఈమె దక్కించుకున్న విజయాలను మరే భాషలోనూ దక్కించుకోలేక పోయింది. ఇన్‌స్టాగ్రామ్‌లో 12 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న రాశి ఖన్నా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి తన క్యూట్ అందమైన ఫోటోను షేర్ చేసింది. చీర కట్టులో, పాపట బిల్ల పెట్టుకుని, సింపుల్ హెయిర్ స్టైల్‌తో, చేతికి గాజులు ధరించి పద్దతైన అమ్మాయిగా రాశి ఖన్నా లుక్‌తో మెస్మరైజ్ చేసింది. వావ్ అంటూ ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయే విధంగా స్టిల్ ఇచ్చింది. అలా సైడ్‌కి చూస్తూ ఉన్న రాశి ఖన్నాను నెటిజన్స్ తెగ లైక్ చేస్తున్నారు. రాశి ఖన్నా షేర్ చేసిన కొన్ని గంటల్లోనే లక్షకు పైగా లైక్స్‌ను దక్కించుకుంది. ఈమె అందంకు ఎంతో మంది లవ్ ఈమోజీలు షేర్ చేస్తూ తమ అభిమానం పంచుకున్నారు. తెలుగులో ఈమె ఊహలు గుసగుసలాడే సినిమా తర్వాత జోరు, జిల్, శివం, బెంగాల్ టైగర్, సుప్రీమ్, హైపర్, జై లవకుశ, ఆక్సీజన్, టచ్ చేసి చూడు ఇలా వరుసగా పెద్ద సినిమాల్లో నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. పలు సినిమాలు సూపర్ హిట్ కాగా కొన్ని సినిమాలు యావరేజ్ టాక్‌ను సొంతం చేసుకున్నాయి. కానీ ఈమె స్టార్ హీరోకు జోడీగా జై లవకుశలో తప్ప మరే సినిమాలో నటించే అవకాశాన్ని దక్కించుకోలేక పోయింది. నటిగా ప్రస్తుతం బిజీగా ఉన్నప్పటికీ ఇంకాస్త జోరు పెంచాల్సిన అవసరం ఉందనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్న రాశి ఖన్నాకు తెలుగులో మరిన్ని ఆఫర్లు రావాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# గ్లామర్‌తో స్టైల్ కలబోత.. పాయల్ రాజ్‌పుత్ బోల్డ్ లుక్ వైరల్



టాలీవుడ్‌లో గ్లామరస్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న పాయల్ రాజ్‌పుత్, మళ్లీ తన స్టన్నింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. ఇటీవల ఆమె షేర్ చేసిన ఫొటోషూట్ పిక్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. డార్క్ పర్పుల్ గౌన్‌లో, చక్కని మెటాలిక్ బెల్ట్‌తో, హెయిర్ స్టైలింగ్‌ను రెండు పిక్‌టైల్స్‌లా మార్చి తనను ఒక డిఫరెంట్ గ్లామర్ లుక్‌లో చూపించింది. ముఖ్యంగా ఒక ఫోటోలో కనబడిన తీరు తీరు నెటిజన్లను ఆకట్టుకుంది. పాయల్ ఈ ఫొటోషూట్‌లో స్టైల్‌తో పాటు ఫన్ మూమెంట్స్‌ను కూడా కలిపింది. ఒకవైపు బోల్డ్ ఎక్స్‌ప్రెషన్స్‌తో ఆకట్టుకోగా, మరోవైపు చిరునవ్వుతో ఫోటోలకే కొత్త స్పార్క్ ఇచ్చింది. "మీ హృదయం ఎల్లప్పుడూ మిమ్మల్ని నడిపించనివ్వండి" అనే క్యాప్షన్‌తో ఈ ఫొటోషూట్‌లో ఉన్న భావోద్వేగాన్ని చెప్పకనే చెప్పింది. పాయల్ రాజ్‌పుత్ కెరీర్‌ను పరిశీలిస్తే.. పంజాబీ చిత్రాలతో ప్రారంభమైన ఆమె ప్రయాణం, '%=శ%100'తో తెలుగులో బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తరువాత ఆమెను గ్లామర్ బ్యూటీగా చూడటం మొదలుపెట్టారు. 'వెంకీ మామ', 'డిస్కోరాజా', వంటి సినిమాలతో టాలీవుడ్‌లో మంచి మార్క్ ఏర్పరచుకుంది. కానీ కొంతకాలంగా మంచి హిట్ లేకపోవడంతో వెబ్ సిరీస్‌లు, గ్లామర్ ఫొటోషూట్ల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతోంది. చివరగా ఆమె 'మంగళవారం' అనే థ్రిల్లర్‌లో కనిపించింది.

# స్టైలిష్ లుక్‌లో అందాల శృతి



కమల్ హాసన్ నట వారసురాలు శృతి హాసన్ ఇండస్ట్రీలో ఇప్పటికే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. కమల్ కూతురు అనే బ్రాండ్ ఇమేజ్ ఆమెకు మొదటి నుంచి లేదు. సొంత ఇమేజ్‌తోనే, సొంత ప్రతిభతోనే నటిగా రాణిస్తూ, ఆఫర్లు దక్కించుకుంటూ వచ్చింది. మొదటి సినిమా హిందీలో చేయడంతో పాటు, మొదటి సినిమాలోనే బికినీ ధరించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. స్టార్ కిడ్స్ అంటే ఎంట్రీ మరోలా ఉంటుంది. కానీ శృతి హాసన్ అందరిలా కాదు. ఆమె ప్రత్యేకంగా సినిమాలు చేసింది, ప్రత్యేక పాత్రలు, ప్రత్యేక పాటల్లోనూ నటించడం ద్వారా పాన్ ఇండియా స్టార్ హీరోయిన్స్ జాబితాలో చోటు దక్కించుకుంది. హిందీ సినిమా ఇండస్ట్రీలో నటిగా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత తెలుగు, తమిళ్ భాషల్లో నటించింది. తెలుగులో ఈమె నటించిన గబ్బర్ సింగ్ సూపర్ హిట్ అయింది. పవన్ తో చేసిన ఆ సినిమా శృతి హాసన్‌కు మొదటి సూపర్ హిట్ అనే విషయం తెల్సిందే. ఆ సినిమా తర్వాత బలుపు, ఎవడు, రేసు గుర్రం, శ్రీమంతుడు, క్రాక్ ఇలా చాలా సినిమాల్లో నటించింది. హీరోయిన్‌గా ఈమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద కొన్ని సూపర్ హిట్‌గా నిలవగా, కొన్ని నిరాశ పరిచాయి. అయినా ఈమె కెరీర్‌లో వరుస ఆఫర్లు దక్కించుకుంది. ఐటెం సాంగ్స్‌కి సైతం భారీ పారితోషికం దక్కించుకున్న అరుదైన ఘనత ఈమెకు దక్కింది అనడంలో సందేహం లేదు. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా అందమైన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 24 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న శృతి హాసన్ తాజాగా మరోసారి స్టైలిష్ అవతార్‌లో ఫోటోలను షేర్ చేసింది. ఇతర హీరోయిన్స్‌కి చాలా భిన్నంగా ఈమె ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ ఉంటుంది. అందమైన ఫోటోలు, వీడియోలను ఈమె షేర్ చేయడం కాకుండా విభిన్నంగా ఉన్న ఔట్ ఫిట్‌లను ఈమె ధరించి వైరల్ అవుతూ ఉంటుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH, Karimnagar (Dist.), Telangana-505001, Editor: PENAGONDA SATHISH. RNI.No. T/TG/2024/0523/7229/1544 Cell: 8333818121, email: akankshanewsdaily@gmail.com